నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గుంటూరు పల్నాడు
మంగళవారం10 ఫిబ్రవరి 2026 - పేజీలు 8

## పీజీఆర్ఎస్ అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజలు అందించిన అర్జీలు సత్వరమే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి సూచించారు.

“మార్గదర్శకాలు పాటిస్తూ అర్జీలను విత్ ఇన్ ఎస్ఎల్ఏ లోనే పరిష్కరించేలా జిల్లా అధికారులందరూ ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి సూచించారు.”

సోమవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ( పీ.జీ.ఆర్ఎస్) జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్ గంగరాజు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పీజీఆర్ఎస్ లో రెవెన్యూ, నాన్ రెవెన్యూ అంశాలకు సంబంధించి ప్రజలు 466 అర్జీలను అందించారు. ఇందులో జిల్లా కలెక్టర్ స్థాయిలో జరిగిన 3 లో



## ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట స్థానిక కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో

వివరాలు 3 లో



## ఆంధ్ర రాష్ట్రంలో ప్రతిపాదిత రక్షణ ప్రాజెక్టుల సత్వర అభివృద్ధికి, వ్యవస్థ బలోపేతానికి చొరవ చూపండి

కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కోరిన ఎంపీలు లావు 3 లో

## అశ్లీల నృత్యాలు ప్రదర్శిస్తే ఉపేక్షించం

### నర్సాపేట డిఎస్పి హనుమంతరావు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట లోని డి.ఎస్.పి కార్యాలయం లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఈ నెల 15 వ తేదీన జరిగే కోటప్పకొండ లోని శ్రీ త్రికోటేశ్వర స్వామి తిరుణాల సందర్భంగా నాన్ ఎలక్ట్రానిక్ ప్రభలు 100 ఎలక్ట్రిక్ ప్రభలు 20 నుంచి 25 వరకు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. ఆలయాల పరిసరాలలో డెకరేషన్ లైటింగ్ ఏర్పాటు చేసే ప్రదేశాలలో, విద్యుత్ ప్రభ ల విద్యుత్ వైర్ల వద్దకు భక్తులు, పిల్లలు వెళ్లకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రబల కమిటీ, ఆర్కెస్ట్రా అశ్లీల పాటలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పు అని హెచ్చరించారు. ఎటువంటి అవాంఛ నీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తిరునాళ్ల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు జరుగుతుందన్నారు. మహాశివరాత్రి సందర్భంగా లక్షల సంఖ్యలో భక్తులు వస్తారని అంచనా వేసినట్లు తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ముందుస్తు చర్యలు తీసుకున్నామని, 3 లో

మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ తిరునాళ్ల కు ఏర్పాటు చేసే విద్యుత్ ప్రభల వద్ద నిర్వహించే కార్యక్రమాల్లో అశ్లీల నృ త్యాలు ప్రదర్శిస్తే ఉపేక్షించ బోమని నరసరావుపేట డిఎస్పి హెచ్చరించారు.

## మాదక ద్రవ్యాలను నివారిద్దాం... యువత జీవితాలను కాపాడుదాం



గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ : మాదక ద్రవ్యాలను నివారించి, యువత జీవితాలను కాపాడాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ట

వివరాలు 3లో...

## మంగళగిరిలో ఈ నెల 13న మెగా జాబ్ మేళా

**మంగళగిరి, మేజర్ న్యూస్:** నగరంలోని వీటిజేఎం ఐవి టిఆర్ డిగ్రీ కళాశాలలో ఈనెల 13వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. యువతకు ఉపాధి అవకాశాలు అందించడమే లక్ష్యం గా నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ జాబ్ మేళాలో 15 కు పైగా కంపెనీలు పాల్గొననున్నాయని, మొత్తం 590 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్ వంటి అర్హతలున్న 18 నుండి 40 ఏళ్ల మధ్య వయస్సు గల నిరుద్యోగులు తమ విద్యార్హత సర్టిఫికేట్లు, ఫోటోలు, బయోడేటాతో పాటు ఆధార్ కార్డుతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావచ్చునని తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ 10 వేల నుండి రూ.50 వేల వరకు వేతనాలు లభించనున్నాయి. రిజిస్ట్రేషన్ కోసం అభ్యర్థులు నైపుణ్యం పోర్టల్ (naipunyam.ap.gov.in) ద్వారా నమోదు చేసుకోవచ్చునని ఇతర వివరాలకు, సెల్:99667 88993,80745 97926,77805 88993 లలో సంప్రదించవచ్చు. జాబ్ మేళా రోజు ప్రత్యక్ష రిజిస్ట్రేషన్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. కావున నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# నీతిమంతుని జ్ఞాపకం చేసుకొనుట ఆశీర్వాదకరం

- ఆయన జీవితం నేటి విశ్వాసుల జీవితాలకు ప్రేరణ
- క్రీస్తు మార్గంలో నడిచే విధానానికి స్ఫూర్తి
- దైవజనులు ఫాదర్. ముంగమూరి దేవదాసు కు ఘన నివాళులు





పెదకాకాని మేజర్ న్యూస్ : నీతిమంతుని జ్ఞాపకం చేసుకొనుట ఆశీర్వాదకరమని, బైబిల్ మిషన్ అధ్యక్షులు రెవరెండ్ జె. శామ్యేల్ కిరణ్ అన్నారు. పెద్దకాకాని స్వస్థిశాలలో సోమవారం దైవజనులు ఫాదర్ ముంగమూరి దేవదాసు జ్ఞాపకార్థ కూడిక జరిగింది. ఆధ్యాత్మిక నాయకుడు, బైబిల్ మిషన్ వ్యవస్థాపకులు దైవజనులు ఫాదర్ ముంగమూరి దేవదాసును స్మరించుకుంటూ భక్తులు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రెవరెండ్ జె. శామ్యేల్ కిరణ్ మాట్లాడుతూ, ప్రభువుతో నిత్య సహవాసంలో జీవించిన దైవజనుల జ్ఞాపకార్థం ప్రార్థనలు చేయుట ద్వారా సంఘానికి దీవెనలు మెండుగా ప్రవహిస్తాయని తెలిపారు. దేవుని సేవలో అంకితభావంతో జీవించిన వారి జీవితం తరతరాలకు మార్గదర్శకమై నిలుస్తుందని అన్నారు. క్రీస్తు మార్గంలో నడిచే విధానానికి ఆయన ఒక సజీవమైన సాక్ష్యమని అన్నారు. ప్రవక్తను నమ్ముకుంటే ప్రవక్త ఫలాలు పొందుతారని తెలిపారు. ఫాదర్ ముంగమూరి దేవదాసు అయ్య జీవితం అనేకులకు ఆత్మీయ మార్గదర్శకమై, వినయము, సేవాభావము, విశ్వాసముతో కూడిన క్రైస్తవ జీవనానికి ఆదర్శంగా నిలిచిందని వక్తలు గుర్తు చేశారు. ఆయన అనుభవాలు, సంఘ నిర్మాణంలో చేసిన సేవలు, బైబిల్ మిషన్ ద్వారా నిర్వహించిన ఆత్మీయ కార్యక్రమాలు నేటి విశ్వాసుల జీవితాలకు గొప్ప ప్రేరణగా మారాయని తెలిపారు. ప్రభువు యేసుక్రీస్తు నామములో ఫాదర్ దేవదాసు ప్రకటించిన వాక్యాలు, రచించిన గ్రంథాలు సంఘాన్ని బలపరచి, విశ్వాస జీవితంలో నూతన ఉత్సాహాన్ని నింపాయని పేర్కొన్నారు. అనంతరం ఫాదర్. దేవదాసు జీవిత చరిత్రలోని ముఖ్య ఘట్టాలను ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆయన సేవా ప్రయాణం, బేతేలు గృహంతో ఉన్న అనుబంధం, అనుభవాలు, దేవునిపై ఉన్న అచంచల విశ్వాసం, సంఘపట్ల చూపిన ప్రేమను ఈ నాటికలు హృద్యంగా ఆవిష్కరించాయి. ఈ కార్యక్రమంలో బైబిల్ మిషన్ వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ పి. జాన్ దేవదాసు, జాయింట్ సెక్రటరీ రెవరెండ్ డి. సుధాకర్, గవర్నింగ్ బాడీ సభ్యులు, యాజకులు, సేవకులు మరియు విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ ఆర్టీసీ సంస్థలో ప్రైవేట్ సేవలను అంగీకరించడం నష్టదాయకం




గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ : పూణె కు చెందిన పినాకిల్ ఎలక్ట్రికల్ మొబైలిటీ సొల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీకి విద్యుత్ బస్సులను నడపడానికి ఆర్టీసీ డిపోలను హ్యాండ్ ఓవర్ చేయడాన్ని తక్షణమే ఆపాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు బ్రాడీపేటలోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పి.ఎం ఈ బస్సు పేరుతో ప్రైవేటు విద్యుత్ బస్సులను పూణె కు చెందిన పినకల్ కంపెనీ నిర్వహిస్తున్నట్లు, దానికోసం రాష్ట్రంలోని 11 డిపోలకు చెందిన 12 స్థలాలను వారికి అప్పగించాలని నిర్ణయించినట్లు 4.2.2026 ఆర్టీసీ కమిషనర్ సర్క్యుల్ జారీ చేయడాన్నీ తప్పు పట్టారు.విద్యుత్ బస్సులను నేరుగా ఆర్టీసీ సంస్థే నడిపేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు కంపెనీకి వందల కోట్ల విలువ చేసే భూములను అప్పనంగా ఇచ్చి, డిపోల నిర్వహణకు కావాల్సిన మౌలిక సదుపాయాలను ఏపీఎస్ఆర్టీసీ కల్పించడం ఏమిటని ప్రశ్నించారు. విజయవాడలోని విద్యాధరపురం, గుంటూరు 2, నెల్లూరు 2, తిరుపతిలోని మంగళం డిపోలను పూర్తిగా విద్యుత్ బస్సులు యజమానికి ఇవ్వాలని ఉత్తర్వులు ఇవ్వడం ఆర్టీసీ సంస్థ ప్రయోజనాలకు నష్టకరం. విద్యుత్ బస్సుల ఏర్పాటుకు సంబంధించిన అంశాలపై ఆర్టీసీ అసోసియేషన్ల తో చర్చించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కే శ్రీనివాస్ రావు, ఎం సాంబశివరావు పాల్గొన్నారు.

# 17న డీ వార్మింగ్ డే

### - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



గుంటూరు, కలెక్టరేట్, మేజర్ న్యూస్: జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం (డీ వార్మింగ్ డే)ను ఈ నెల 17వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పోస్టర్ ను కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం కింద చేపట్టడం జరుగుతోందని చెప్పారు. అన్ని అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో 17వ తేదీన ఉచితంగా ఇవ్వబడే అల్బెండజోల్ 400 మిల్లీ గ్రాముల మాత్ర ద్వారా నులిపురుగుల సంక్రమణను సులభంగా నిర్మూలించవచ్చ న్నారు. గుంటూరు జిల్లాలో గల 1 నుండి 19 సంవత్సరం గల బాల బాలికలు కు సుమారు 471937మందికి మాత్రలు వేయడం జరుగుతుందని చెప్పారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమము రోజున డీవార్మింగ్ జరగని పిల్లలకు ఫిబ్రవరి 24వ తేదీన జరిగే మాప్-అప్ రోజున అల్బెండజోల్ 400 మిల్లీ గ్రాముల మాత్రను వేయాలని తెలిపారు.

**వయస్సు వారి దోసుల వివరాలు...**

సంవత్సరం నుండి 2 సంవత్సరములు వయస్సు గల పిల్లలకు సగము మాత్రను నీటిలో కరిగించి త్రాగించాలి, 2 నుండి 3 సంవత్సరములు వయసు గల పిల్లలకు పూర్తి మాత్రను నీటిలో కరిగించి త్రాగించాలి. 3 నుండి 19 సంవత్సరము వయసు గల వారికి పూర్తి మాత్రను చప్పరించేటట్లు చూడాలి. మధ్యాహ్నం భోజనం చేసిన అర గంట తరవాత మాత్రలను వేయాలి. నులిపురుగులు ఉంటే పోషకాహార లోపం, శారీరక, మానసిక ఎదుగుదల లోపాలు కలుగుతాయని చెప్పారు. రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, నీరసం, ఆందోళన, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటి రుగ్మతలు ఉంటాయన్నారు. పిల్లలకు నులిపురుగుల నిర్మూలన వలన రక్తహీనతను నివారిస్తుందని, పోషకాల గ్రాహ్యతను మెరుగు పడుతుందని, చదువుపై ఏకాగ్రతను, నేర్చుకునే సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. పరిసరాలలో నులిపురుగుల వ్యాప్తిని తగ్గించి సమాజానికి మేలు చేస్తుందన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. కే విజయలక్ష్మి మాట్లాడుతూ నులిపురుగుల నుండి రక్షణకు శుభ్రత పాటించాలన్నారు. కూరగాయలు, పళ్ళను శుభ్రమైన నీటితో కడగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. బూట్లు, చెప్పులు ధరించాలని, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయరాదని, ఎప్పుడూ మరుగుదొడ్డిని ఉపయోగించాలని సూచించారు. ఏదైనా తినడానికి ముందు, తరువాత., మరుగుదొడ్డి వాడిన తరువాత చేతులు సబ్బుతో శుభ్రంగా కడగాలని చెప్పారు. మాత్రను చప్పరించి లేదా బాగా నమిలి శుభ్రమైన నీటితో మింగాలని తెలిపారు. నులి పురుగుల మాత్ర వలన ఎటువంటి ఇబ్బందులు ఉండవని, ఎవరికైన వికారం, కనుపు నొప్పి వంటి సమస్యలు వస్తే వెంటనే దగ్గరలో ఉన్న ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా గాయత్రి మాత 16 రోజుల పండుగ వేడుక

గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: చౌడవరం పరిధిలోని దాసరి పాలెం గ్రామంలో కొలువై ఉన్న ప్రసిద్ధ పంచముఖి గాయత్రి మాత దేవాలయంలో 74వ బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం నాడు గాయత్రి మాత సూర్య నారాయణ స్వామి కల్యాణ మహోత్సవ 16 రోజుల పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు వెండి పట్టుచీరలతో ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. చుట్టుపక్కల గ్రామాలు, గుంటూరు నగరం సహా పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వేలాది మంది పాల్గొనగా, దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన కోలాటాల ప్రదర్శనలు, భక్తి పాటలు, భజన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలతో దాసరి పాలెం గ్రామం అంతా ఆధ్యాత్మిక పండుగ శోభతో వెలుగొందింది. కార్యక్రమాన్ని దేవాలయ మేనేజింగ్ ట్రస్టీ వడ్డే రామిరెడ్డి, సెక్రటరీ వడ్డే విజయభాస్కర్ రెడ్డితో పాటు ఇతర కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

# నరసరావు పేట ఇంజనీరింగ్ కాలేజ్ ఎన్సీసీ విభాగంలో 202526 ర్యాంకుల ప్రకటన

### - ఆల్ ఇండియా తల్ సైనిక్ క్యాంప్‌లో సత్తా చాటిన మణి కుమార్‌కు ఎస్ యూఓ భాద్యతలు






నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ : నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజ్, ఎన్సీసీ విభాగం ఆధ్వర్యంలో 2025-26 శిక్షణా సంవత్సరానికి సంబంధించిన ఎన్సీసీ క్యాడెట్ల ర్యాంకులను అధికారికంగా ప్రకటించడం జరిగింది. 23వ ఆంధ్రప్రదేశ్ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ గోపాల్ త్రిపాఠి ఆదేశాల ప్రకారం, ఎన్సీసీ నియమ నిబంధ నలకు లోబడి ఈ ర్యాంకుల కేటాయింపు జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్. వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయ కత్వ లక్షణాలు, దేశభక్తిని పెంపొందించడంలో ఎన్సీసీ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ప్రతిభ, కృషి, నిబద్ధతతో శిక్షణలో ఉత్తమంగా నిలిచిన క్యాడెట్లకు ర్యాంకులు లభించడం గర్వకారణమని తెలిపారు. 05-కాయ్ ఎన్సీసీ కు సంబంధించి, ఆల్ ఇండియా తల సైనిక్ క్యాంప్తో పాటు మూడు జాతీయ స్థాయి క్యాంప్స్ లో పాల్గొని, క్రమశిక్షణ మరియు నాయకత్వ నైపుణ్యాలతో తన సత్తాను చాటిన సిహెచ్ .మణి కుమార్ ను కంపెనీ సీనియర్ అండర్ ఆఫీసర్ గా నియమించినట్లు తెలిపారు. జూని యర్ అండర్ ఆఫీసర్లు గా పి. గీతా సాయి శ్రీవల్లి, ఎన్. సాహిత్య రెడ్డి లు, సిక్యూ ఎంఎస్ గా బి. కిషోర్ బాబు, సి ఎస్ ఎం గా కె. గురు సాయి, సార్జెంట్లుగా.పి. లిఖిత నందిని, బి. నీలిమా, పి. అనూష, డి. సమీరా, ఎం. పద్మ తేజస్విని లను ఎంపిక చేసినట్లు వివరించారు. ఈ వివరాలను కళాశాల ఎన్సీసీ అధికారి లెఫ్టినెంట్ మేడికొండ రాజేష్ బాబు వెల్లడిస్తూ, ఎంపికైన క్యాడెట్లు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ, ఇతర క్యాడెట్లకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. దేశ సేవే లక్ష్యంగా యూనిటీ అండ్ డిస్కప్లైన్ నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి



గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ : నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని మగ (35) వ్యక్తి మృత దేహం కనుగొన్నట్లు నల్లపాడు సిఐ కె వంశీధర్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5వ తేదీ రత్నగిరి కాలనీ మెయిన్ రోడ్ లో గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నట్లు స్థానికులు అందించిన సమాచారం మేరకు నల్లపాడు పోలీసులకు సంఘటనా స్థలానికి చేరుకొని గుర్తు తెలియని మగ (35)వ్యక్తి వివరాల కోసం చుట్టుపక్కల విచారించిన ఆచూకీ తెలియకపోవడంతో సదరు వ్యక్తిని చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సీఐ తెలిపారు. వ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించిన మేరకు నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచినట్లు సీఐ కె వంశీధర్ తెలిపారు. మృతుడిని గుర్తించిన వారు నల్లపాడు పోలీసులు సంప్రదించి మృత దేహం తీసుకు వెళ్ళవచ్చును అన్నారు. సంప్రదించవలసిన ఎస్ హెచ్ ఓ సెల్ నెంబర్ 8688831376 కు తెలియపరచి తీసుకు వెళ్ళవచ్చునన్నారు.

# ప్రతి ఇంటి నుండి నూరు శాతం
# తడిపొడిగా వ్యర్థాలు సేకరించాలి



**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** గుంటూరు నగరంలో ప్రతి ఇంటి నుండి నూరు శాతం తడిపొడిగా వేరు వేరుగానే వ్యర్థాలు సేకరణ చేయాలని, ప్రజలు కూడా వేరుగా ఇచ్చి సహకరించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ కోరారు. సోమవారం 14, 19 వార్డ్ ల్లోని పలు ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డ్ సచివాలయాల వారీగా మైక్రో ప్యాకెట్ల మేరకు ప్రతి ఇంటి నుండి వ్యర్థాలను వేరువేరుగా ఇచ్చేలా కార్మికులు, కార్యదర్శులు అవగానన కల్గించాలన్నారు. ప్రతి రోజు సేకరణ జరుగుతున్న వ్యర్థాలను ఏటుకూరు రోడ్ లోని వేయింగ్ మెషిన్ ద్వారా తూకం చెక్ చేస్తారని, కాని ఎక్కువ డివిజన్ల నుండి నిర్దేశిత లక్ష్యం కంటే తక్కువ రావడం గమనించామని, అంటే ఆయా ప్రాంతాల్లో చెత్త సేకరణ సమర్దవంతంగా జరగడం లేదన్నారు. మంగళవారం నుండి ఎంహెచ్ఓ, వెహికిల్ షెడ్ డిఈఈలు ఏ వార్డ్ నుండి వస్తున్న వాహనంలో తక్కువ చెత్త వస్తుంది రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు. నగరంలో ఎక్కడా బ్లాక్ స్పాట్ లు ఉండడానికి వీలు లేదన్నారు. కమర్షియల్ చెత్త సేకరణ పూర్తి స్థాయిలో జరగడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, సదరు ఏజన్సీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి. సేకరణ సక్రమంగా చేయకుంటే చర్యలు తీసుకుంటామని తెలియచేయాలని సిఎంఓహెచ్ ని ఆదేశించారు. అనంతరం అభివృద్ధి పనుల గూర్చి అడిగి తెలుసుకొని, పనుల్లో జాప్యం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారాణి, టెండర్ పొందిన పనులు నిర్దేశిత గడువులోగా జరిగేలా ఇంజినీరింగ్ అధికారులు భాధ్యత వహించాలన్నారు. నల్లచెరువు వాకింగ్ ట్రాక్ లో పెండింగ్ అభివృద్ధి పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. వార్డ్ సచివాలయ కార్యదర్శులతో మాట్లాడుతూ యూనిఫైడ్ సర్వే, ఆస్తి పన్ను వసూళ్లు నూరు శాతం పూర్తీ చేయాలన్నారు. ఈ పర్యటనలో సిపి రాంబాబు, ఎస్ఈ వెంకటేశ్వరరావు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, కార్పొరేటర్ వేముల జ్యోతి పద్మజ, ఈఈలు విష్ణు, వేణు, డిసిపి సూరజ్, ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీ నారాయణ, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



## అన్న క్యాంటీన్లలో అధికారులు పరిశుభ్రమైన భోజనం అందించాలి

**– నగర కమిషనర్ కె.మయూర్ అశోక్**

**గుంటూరు కలెక్టరేట్ మేనేజర్ న్యూస్ :** అన్నక్యాంటీన్ల పరిసరాల్లో వినియోగంలో లేని వస్తువులను తొలగించి, శుభ్రత పాటించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. సోమవారం నల్లచెరువు మెయిన్ రోడ్ లోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలోని అన్న క్యాంటీన్లలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వినియోగించని వస్తువులను తొలగించాలన్నారు. ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి, ఆహార నాణ్యత, రుచిపై అడిగి తెలుసుకొని, ఏమైనా సమస్యలు ఉంటే తెలియచేయడానికి ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలనలో
# ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలి




**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలనలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా వెట్టి చాకిరి వ్యవస్థ (బాండెడ్ లేబర్) నిర్మూలనపై కార్మిక శాఖ ఆధ్వర్యంలో సోమవారం భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలన కావాలంటూ పెద్ద ఎత్తున నినాదాలతో ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని, సమష్టి కృషితో సమసమాజం సాధ్యం అవుతుందన్నారు. వెట్టి చాకిరి వ్యవస్థ ఒక సామాజిక దురాచారమన్నారు. భారత రాజ్యాంగం ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ, గౌరవప్రద జీవనంకు అవకాశం కల్పిస్తుందని చెప్పారు. ప్రభుత్వం వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలన చట్టం ద్వారా ఈ వ్యవస్థను పూర్తిగా నిషేధించిందన్నారు. ఈ చట్టంపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం, బాధితులను గుర్తించడం, పునరావాసం కల్పించడంపై పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా బలవంతపు కార్మిక వ్యవస్థ, అప్పుల బానిసత్వం వంటి ఘటనలు కనిపిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. బాధితులకు ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక సహాయం, ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు. సామాజిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ కలిసి వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ గౌరవప్రదమైన జీవితం గడపాలనే లక్ష్యంతో సమాజం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, కార్మిక శాఖ ఉప కమిషనర్ ఎ. గాయత్రి దేవి, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, కార్మిక శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఉబర్ తరహాలో డ్రోన్ సేవలు

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఉబర్ తరహాలో డ్రోన్ సేవలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఈ మేరకు రైతుల అవగాహన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సోమవారం కలెక్టర్ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉబర్ క్యాబ్ బుకింగ్ తరహాలో డ్రోన్ సేవలు పొందవచ్చున్నారు. ఎప్పుడైనా, ఎక్కడైనా ఆంధ్రప్రదేశ్ అంతటా సేవలు లభిస్తాయని చెప్పారు. పురుగు మందులు, ఎరువులు, విత్తనాలు డ్రోన్ ద్వారా చల్లడం వంటి ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. ఒకే యాప్ లో అనేక సేవలు లభిస్తాయని చెప్పారు. డ్రోన్ వినియోగం వలన సమయం, కూలీల ఆదా అవుతుందని అన్నారు. సమీప ప్రాంతంలోనే అద్దెకు డ్రోన్ సేవలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. పొలాల్లో ఖచ్చితత్వం, సమర్థతతో మందులు వేయడం, పిచికారి చేయడం వంటి పనులు చేపట్టవచ్చని అన్నారు. ప్లే స్టోర్ లో ఉబరైజేషన్ ఆఫ్ కిసాన్ డ్రోన్స్ యాప్ డౌన్లోడ్ చేసుకోవడం ద్వారా లేదా సంబంధిత క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయడం వలన డ్రోన్ సేవలు పొందవచ్చు న్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.పద్మావతి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## జీఎంసీకి అందే అన్ని ఫిర్యాదుల శాశ్వత పరిష్కారానికి చర్యలు

**– నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర**





**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు నగరపాలక సంస్థలో ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్ ప్రజలు అందించే ఫిర్యాదులను శాశ్వత పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో జరిగిన పిజిఆర్ఎస్ ద్వారా అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, విభాగాధిపతులతో కలిసి ప్రజల నుండి అర్జీలను తీసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ అర్జీలు తీసుకొని అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజలు ఇస్తున్న ప్రతి అర్జీకి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. వార్డ్ సచివాలయ స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలను అక్కడే పరిష్కరించేలా నోడల్ అధికారులు, విభాగాధిపతులు పర్యవేక్షణ చేయాలనన్నారు. ప్రధానంగా త్రాగునీరు, పారిశుద్యం, ఆక్రమణలు వంటి సమస్యల సత్వర పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి అర్జీని ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చేస్తామనే భరోసా ప్రజలకు కల్పించాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా 58 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 18, ఇంజినీరింగ్ విభాగం 16, రెవెన్యూ విభాగం 15, ప్రజారోగ్య విభాగం 3, ఉపా సెల్ 3, అకౌంట్స్ విభాగానికి సంబందించి 3 ఫిర్యాదులు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, సిటి ప్లానర్ రాంబాబు, ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీ నారాయణ, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

## సజ్జలను కలిసిన కళ్ళం, రాయపాటి
# నియోజవర్గ పరిస్థితులపై చర్చ



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి ని వారి నివాసం నందు సోమవారం సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, పార్టీ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు ,రాష్ట్ర రైతు సలహా మండలి మాజీ అధ్యక్షులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన రాజకీయ పరిస్థితులు,పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై సారవంతమైన చర్చ జరగిందని వారు తెలిపారు. పార్టీని కిందస్థాయి వరకు మరింత బలోపేతం చేయాలని, ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగించాలని సజ్జల సూచించినట్లు వారు తెలిపారు.

## కొత్త సినిమాలకు టైటిల్స్ రిజిస్ట్రేషన్ తెనాలిలోనే : దిలీప్ రాజా



**తెనాలి మేజర్ న్యూస్ :** కొత్త సినిమా లకు టైటిల్స్ రిజిస్ట్రేషన్, పబ్లిసిటీ క్లియరెన్స్ జారీచేసేశీదుకు కేంద్ర ప్రభుత్వ సమాచార ప్రసారశాఖ అనుమతి ఇచ్చిశీదని మూవీ ఆర్టిస్టు అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ వ్యవస్థాపకులు,సినీ దర్శకుడు దిలీప్ రాజా తెలిపారు.సీమాంధ్ర ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ తరపున కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖను కోరగా అనుమతి వచ్చిందని ఆయన చెప్పారు.రూరల్ మండలం పెదరవూరు ఫిలిం స్టూడియోస్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ స్టూడియో నుండి ఇప్పటికే ల్యాబ్ లెటర్,డ్యూరేషన్ సర్టిఫికేట్ జతపరచి సినిమాలను సెన్సార్ కు పంపిస్తున్నట్లు వివరించారు. పైరవీలకు అవకాశం లేకుండా పారదర్శకంగా తెనాలి నుండి సెన్సార్ కార్యాలయానికి కొత్త సినిమాలను సెన్సార్ కోసం పంపడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. డబ్బింగ్ సినిమాలను తాము సెన్సార్‌కు పంపలేమని దిలీప్ రాజా స్పష్టం చేశారు. డ్యూరేషన్ ప్రకారంగా సెన్సార్ కు ఎంత రుసుం చెల్లించాలో సిబిఎఫ్ సి వెబ్ సైట్ లో చూసి నిర్ధారించుకున్న అనంతరం ఆ మొత్తాన్ని మధ్యవర్తుల ప్రమేయశీ లేకుండా డైరెక్ట్ గా ఆన్ లైన్ లో ప్రభుత్వానికి ఆయా నిర్మాతలు చెల్లించుకోవచ్చని ఆయన సూచించారు. సమావేశంలో అసిస్టెంట్ డైరెక్టర్ నరేష్ దోనే పాల్గొన్నారు.

## వేతనాలు పెంచాలంటూ సాగర్ సిమెంట్స్ కార్మికుల ధర్నా

### – విధులు బహిష్కరించిన కాంట్రాక్ట్, సివిల్ కార్మికులు



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** వేతనాలు పెంచాలంటూ పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం సాగర్ సిమెంట్స్ కాంట్రాక్ట్, సివిల్ కార్మికులు విధులు బహిష్కరించి ధర్నా కు దిగారు.ఆంధ్రా సిమెంట్స్ ను జేపి యాజమాన్యం నుండి సాగర్ సిమెంట్స్ గ్రూప్ టేకోవర్ చేసుకొని మూడేళ్లు అవుతున్న ఇంతవరకు ఒక్క రూపాయి కూడా వేతనాలు పెంచలేదని ఆరోపిస్తూ కర్మాగారం లోని కెసిఆర్, సివిల్ కార్మికులు సుమారు 200 మంది సోమవారం విధులు బహిష్కరించి మెరుపు ధర్నా కు దిగారు. కర్మాగారం సాగర్ సిమెంట్స్ అధీనంలోకి వచ్చిన సమయంలో మీకు త్వరలో వేతనాలు పెంచుతామని చెప్పి మూడేళ్లు అవుతున్నా ఇంతవరకు రూపాయి పెంచలేదని కార్మికులు ఆరోపించారు. ప్రస్తుతం మార్కెట్ లో నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయని, ప్రస్తుతం ఇస్తున్న వేతనాలతో జీవనం కష్టం గా ఉందని, పలుమార్లు హెచ్ ఆర్ డిపార్ట్మెంట్ కు అర్జీలు ఇచ్చి విన్నవించిన యాజమాన్యం కనీసం స్పందించలేదని కార్మికులు ఆరోపించారు. కెసిఆర్ కాంట్రాక్ట్, సివిల్ కార్మికులు కలిపి సుమారు 400 మంది పై చిలుకు ఉన్నారని, అందరూ విధులు బహిష్కరించి ధర్నా కు దిగినట్లు కార్మికులు తెలిపారు. కార్మికుల ధర్నా అంశం పై యాజమాన్యం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయటంతో దాచేపల్లి సిఐ భాస్కర్ ఫ్యాక్టరీ వద్ద కు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.

## పోషకాలతో కూడిన ఆహారం పంపిణీ



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని 75 తాళ్లూరు ప్రాథమిక హాస్పటల్, పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు, కిషోర బాలికలకు పోషకాలతో కూడిన ఆహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆదిత్య,వెలిగొండ రెడ్డి,శ్రీవిద్య పాల్గొని మాట్లాడుతూ మాగులూరి ఫౌండేషన్ సేవలు ఎప్పటికీ మరువలేనివని వారి చేసే సేవా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధినేత మాగులూరి కృష్ణారావు, కుంచనపల్లి కిరణ్ కుమార్, కొండవీటి ప్రసాద్, జంగాల కమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం

### – ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ శాసనసభ కమిటీ సభ్యులు, శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని నియోజకవర్గం లోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల సమస్య లను ఓర్పుతో విన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్య లో వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక, భూ సంబంధిత, పింఛన్లు, రేషన్, రహదారులు, తాగునీరు, విద్యుత్, వైద్య సేవలు వంటి పలు అంశాలపై అర్జీలు సమర్పించారు. అందిన ప్రతి అర్జీని ఎమ్మెల్యే స్వయంగా పరిశీలిస్తూ సమస్య ల తీవ్రతను తెలుసుకున్నారు. వెంటనే స్పంది స్తూ సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి ఆయా సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగా ల్సిన అవసరం లేకుండా సమస్యలను నేరుగా తెలియ జేసేందుకు ఈ వేదిక ఉపయోగపడు తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండటం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని, నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతి సమస్యను ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ముఖ్యంగా పేదలు, బడుగు బలహీన వర్గాల సమస్యలు త్వరితగతి న పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయా లని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజలలో ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచుతాయని, ప్రజా పాలన మరింత పారదర్శకంగా మారేందుకు దోహద పడతాయని తెలిపారు.

## వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం




**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** సిపిఎం సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ అప్పారావు పాల్గొని మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించిన 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ల గా మార్చిందని ధ్వజమెత్తారు. లేబర్ కోడ్ల అమలు జరిగితే రానున్న కాలంలో సంఘం పెట్టుకునే హక్కు కోల్పోవడం జరుగుతుందని అన్నారు. లేబర్ కోడ్లలో కార్మికులకు కనీస వేతనాలు రోజుకు 178 రూపాయలుగా ఇవ్వాలని కేంద్రం నిర్ణయించిన వేతనం సరిపో దన్నారు. కార్మికులను రెగ్యులరైజ్ చేయకుండా తాత్సర్యం చేస్తుందని ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ గా తేవడం వలన రాబోయే కాలంలో పర్మినెంట్ చేసే అవకాశాలు సన్నగిల్లుతాయని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని ఉపాధి హామీ పథకాన్ని వికసిత్త రాంజీ గ్రామీణ చట్టంగా తీసుకొచ్చిందని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం బిఎంకెయూ సిపిఐ నాయకులు కె ఈశ్వరరావు మాట్లాడుతూ రైతులు కౌలు రైతులకు వ్యవసాయ కార్మికులకు అన్యాయం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం తప్పుడు విధానాల అమలు చేస్తుందని భవిష్యత్తులో రైతులకు పూర్తిస్థాయిలో నష్టం జరుగుతుందని అన్నారు. కౌలు రైతులకు రైతు సేవ కేంద్రాల ద్వారా వ్యవసాయానికి సహాయం చేయాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జెట్టి బాలరాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో పంచాయతీ వర్కర్లు రైతులు కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. సిపిఐ మండల కార్యదర్శి ఎస్ కరిముల్లా సిఐటియు మండల కార్యదర్శి జి శ్రీనివాసరావు ఎన్ యోగేశ్వరరావు, వై ప్రేమేశ్వరరావు, వై శివయ్య ఎస్ ఆంజనేయులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసం హిందువుల మనోభావాలను దెబ్బతీయొద్దు

### – హైకోర్టు అడ్వకేట్ కొసనం శ్రీనివాసరావు




**మంగళగిరి మేజర్ న్యూస్ :** ప్రపంచంలో అతి పవిత్రమైన పుణ్య క్షేత్రాల్లో ఒకటిగా నిలిచే తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదంలో జంతువుల క్రొవ్వు కలవ లేదంటూ సిట్ స్పష్టమైన నివేదిక ఇచ్చినప్పటికీ కూటమి పార్టీలు తప్పుడు ప్రచారాన్ని ఆపలేదని ప్రముఖ హైకోర్టు న్యాయవాది, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు కొసనం శ్రీనివాసరావు విమర్శించారు. ఈ మేరకు ఆయన సోమవారం మంగళగిరి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి కూటమి పార్టీల తీరుపై మండిపడ్డారు. రాజకీయంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అప్రతిష్ట పాలు చేయాలనే కుట్రతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బిజెపి నాయకులు తిరుపతి లడ్డు ప్రసాదంలో కల్తీ చోటు చేసుకుందంటూ, ఇందుకు కారణం జగన్మోహన్ రెడ్డి అని చేసిన ఆరోపణలు అవాస్తము అని తేలిపోయాయని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి క్రైస్తవుడని ఈ క్రమంలో హిందూ దేవాలయాల్లో లభ్యమయ్యే ప్రసాదాల్లో కల్తీ చేస్తాడనే ప్రచారం ద్వారా హిందువుల ఓటు బ్యాంకు ను జగన్ కి వెళ్లకుండా కుట్రకు తెర లేపారని ఆరోపించారు. ఇందు కోసం లడ్డు అంశాన్ని తెరపైకి తెచ్చారని అన్నారు. కల్తీ ఎప్పుడు జరిగింది ?ఎలా జరిగింది? ఎవరు చెప్పారు? అనేది మాత్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేయలేకపోయారని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో జంతువుల క్రొవ్వు, చేప నూనె ద్వారా తయారుచేసిన నెయ్యితో లడ్డూలను తయారు చేశారని దుష్ప్రచారం చేశారని అన్నారు. ఈ క్రమంలో విచారించి నిజాలను నిగ్గు తేల్చేందుకు సిట్ ద్వారా దర్యాప్తు చేయించారని పేర్కొన్నారు. దర్యాప్తులో సిబిఐ ని కూడా భాగస్వామిని చేశారని తెలిపారు. తిరుపతి లడ్డు ప్రసాదంలో జంతువుల క్రొవ్వు కలవలేదని సిట్ స్పష్టమైన నివేదిక ఇచ్చిందని తెలిపారు. అయినప్పటికీ కల్తీ జరిగిందనే తప్పుడు ప్రచారం ఇప్పటికీ ఆపలేదని తెలిపారు. 58 లక్షల టన్నుల పామాయిల్ లో లక్ష టన్నులు కెమికల్స్ కలిపి 59 లక్షల టన్నుల నెయ్యితో కల్తి నెయ్యి తయారు చేశారని చెబుతున్నారని పేర్కొన్నారు. నెయ్యిలో కలిసినటువంటి కెమికల్స్ పేర్లేమిటి ఎన్ని యూనిట్లు ఎక్కడ కలిపారు? మాన్యువల్ గా ఎంత తయారు చేశారు? యంత్రాలతో ఎంత తయారు చేశారు? అన్నదానిపై స్పష్టత లేకుండా ఎలా మాట్లాడతారని ప్రశ్నించారు. దీనిపై హైకోర్టులో తాను న్యాయవాదిగా ప్రశ్నలను సంధిస్తానని తెలిపారు. కల్తీ నెయ్యిని గుర్తించినప్పుడు ఎక్కడ సీజ్ చేశారు? సీజ్ చేసిన నెయ్యిని ఎక్కడికి పంపారు? అన్నదానికి కూడా జవాబు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం మతపరమైన వ్యతిరేకతను తెచ్చేందుకే జగన్ పై అర్థరహితమైన ఆరోపణలు చేస్తున్నారని ఇది ప్రజలకు అర్థమయిపోయిందని తేల్చి చెప్పారు. జగన్ హయాంలో కల్తీ జరగలేదని ఆయన హిందువుల వ్యతిరేకి కాదని స్పష్టం చేశారు. పైగా శ్రీశైలం ప్రసాదంలో కూడా కల్తీ జరిగిందంటూ ప్రస్తుతం తప్పుడు ప్రచారాలను తెరపైకి తెస్తున్నారని అన్నారు. ఏమి చేయాలో అర్థం కాక బాత్రూంలు శుభ్రపరిచే కెమికల్స్ నెయ్యిలో కలిపారంటూ ఈ కోణంలో విచారించాలని అనటం దారుణమని మండి పడ్డారు. ఏ అంశాల ఆధారంగా చంద్రబాబు ఆరోపిస్తున్నారు చెప్పాలని ప్రశ్నించారు. పవిత్రమైన తిరుపతి లడ్డును ఎందరో కోట్లాదిమంది భక్తులు స్వీకరిస్తారని ఈ క్రమంలో ఈ విధంగా తప్పుడు ఆరోపణలు చేయటం వారిలో అపోహలని రేకెత్తించడమేనని అన్నారు. నిరాధారమైన ఆరోపణలతో హిందువుల మనోభావాలను దెబ్బతీయటం సరికాదని తెలిపారు. ఇప్పటికైనా రాజకీయ లబ్ధి కోసం ఆరోపణలు చేసే విధానానికి ముగింపు పలకాలన్నారు. కల్తీ నెయ్యి అంశాన్ని హైకోర్టు సుమోటోగా తీసుకొని విచారించాలని, లేదంటే తానే రిట్ పిటీషన్ వేస్తానని చెప్పారు.

## కాపులు వైసిపి నాయకులు డ్రామాలు ఆపాలి

### – నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు చింతా



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** వైసీపీ నాయకులు అంబటి రాంబాబు అరెస్టును కాపుల పేరుతో రాజకీయ లబ్ధికి వాడుకోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని గుంటూరు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు చింతా రేణుకారాజు తీవ్రంగా విమర్శించారు. కాపు వైసీపీ నాయకులు డ్రామాలు ఆడటం ఆపాలని హితవుపలికారు. తప్పు చేసిన వ్యక్తిని చట్టం తన పని తాను చేసుకుంటుంటే, దానికి కులం ముసుగు వేసి ప్రజలను రెచ్చగొట్టడం వైసీపీ చేస్తున్న నీచ రాజకీయమని మండిపడ్డారు. అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు, చర్యలే అతని అరెస్టుకు కారణమని, దీనికి కాపు సమాజాన్ని లాగడం క్షమించరాని నేరమని రేణుకారాజు స్పష్టం చేశారు. “తప్పు చేసినవాడు ఏ కులానికి చెందినవాడైనా చట్టానికి లోబడి ఉండాలి. కానీ వైసీపీ నాయకులు మాత్రం నేరాలను సమర్థించేందుకు కులాలను కవచాలుగా మార్చుకుంటున్నారు” అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాపు సమాజం రాజకీయ డ్రామాలకు వేదిక కాదు అని, ఆ సమాజాన్ని అడ్డుపెట్టుకొని వైసీపీ చేస్తున్న ఈ చౌకబారు రాజకీయాలను ప్రజలు ఇప్పటికే తిరస్కరిస్తున్నారని ఆయన అన్నారు. “నిజంగా కాపుల మీద ప్రేమ ఉంటే, వారి అభివృద్ధికి ఒక్క మంచి పని అయినా చేసి చూపించాలి. కానీ వైసీపీకి కావాల్సింది అభివృద్ధి కాదుడ అల్లర్లు, అరాచకమే” అని దుయ్యబట్టారు. చట్టవ్యవస్థను, న్యాయ ప్రక్రియను అడ్డుకోవడానికి వైసీపీ చేస్తున్న ఈ ప్రయత్నాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో తగిన గుణపాఠం తప్పదని చింతా రేణుకారాజు ఈ సందర్భంగా హెచ్చరించారు. వైసిపి అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఈ కాపు నాయకులు కాపు కులానికి ఏమి మేలు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీ పార్టీలో కాపులు. కరేపాకులుగా ఉన్నారనే విషయం గుర్తించాలని రేణుక రాజు సూచించారు.

## ఆధ్యాత్మిక కేంద్రంగా పెదవడ్లపూడి మక్కా మసీద్

- మంత్రి నారా లోకేష్ సేవా స్ఫూర్తితో మసీదు నిర్మాణం కోసం రూ.60వేల విరాళం
- మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడి మక్కా మసీద్ ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తుందని మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ అన్నారు. మంత్రి నారా లోకేష్ సేవాస్ఫూర్తితో పెదవడ్లపూడిలోని రైలుపేట ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న మక్కా మసీదుకు ఆయన సోమవారం రూ.60 వేలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ మాట్లాడుతూ... గ్రామ ప్రజల సహకారంతోనే మసీదు నిర్మాణం సాధ్యమవుతోందని తెలిపారు. మక్కా మసీదు ముస్లిం సోదరుల చిరకాల ఆత్మీయ కోరిక అని, ఈ మసీదు పూర్తయితే అది ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా మాత్రమే కాకుండా సామాజిక సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. గ్రామస్థుల నుంచి వస్తున్న సహకారం ప్రశంసనీయమని, మసీదు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రార్థనలకు అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తామని తెలిపారు.అనంతరం మక్కా మసీదు కమిటీ సభ్యులు, మత పెద్దలతో కలిసి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాదల రమేష్ బాబు,అన్నే చంద్రశేఖర్,జవ్వాది ఆంజనేయులు, యం డి కరిముల్లా, మొద్దుకూరి రమేష్, షేక్ జాన్ సైదా, షేక్ మస్తాన్, షేక్ బాజీ, ఖాదర్, పెద్ద బాజీ, చాని, జాలాది సందీప్, శంషు, బషీర్,, మక్కా మసీదు కమిటీ సభ్యులు, మత పెద్దలు పాల్గొన్నారు.

## వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలనలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

### – జాయింట్ కలెక్టర్ సంజన సింహా




**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలనలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సంజన సింహా పిలుపునిచ్చారు. అంతర్జాతీయ వెట్టి చాకిరి వ్యవస్థ (బాండెడ్ లేబర్) నిర్మూలన దినో త్సవం పై కార్మిక శాఖ ఆధ్వర్యంలో సోమ వారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని నరసరావుపేట కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా జాయింట్ కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలన కావాలంటూ పెద్ద ఎత్తున నినాదాలతో ర్యాలీ సాగింది. ఈ సంద ర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలన లో అందరూ భాగస్వామ్యం కావాలని, సమష్టి కృషితో సమ సమాజం సాధ్యం అవుతుందన్నారు. వెట్టి చాకిరి వ్యవస్థ ఒక సామాజిక దురాచారమన్నా రు. భారత రాజ్యాంగం ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ, గౌరవప్రద జీవనంకు అవకాశం కల్పిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ సహాయ కమిషనర్ ఎస్.కె. మహబూబ్ సుభాని, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఉమాదేవి, కార్మిక శాఖ అధికారులు, నీడ్స్, డిబిఆర్సి వంటి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని మతాలు సమానమే

### – రిటైర్డ్ కలెక్టర్ శామ్యూల్ ఆనంద్ కుమార్



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మతపరమైన అపార్థాలు పెరిగిపోతున్న ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం ను చదవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రిటైర్డ్ కలెక్టర్ ఐ. శామ్యూల్ ఆనంద్ కుమార్ అన్నారు. తాడేపల్లి సుందరయ్య నగర్లో సోమవారం ఏర్పాటైన నియోజకవర్గ పాస్టర్స్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమావేశంకు స్వర్ణ దీపిక మాస పత్రిక సంపాదకులు బెల్లంకొండ శివాజీ రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ కలెక్టర్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ... భారత దేశంలోని అన్ని మతాలు సమానమే,ఏ మతము ఇతర మతాల కన్నా ప్రాధాన్యత కలిగి ఉండదని అన్నారు. 25 వ అధికరణ ప్రకారం దేశంలోని ప్రతి వ్యక్తీ తనకు నచ్చిన మతాన్ని స్వీకరించవచ్చునని,ఆయా ధార్మిక సంస్థలను స్థాపించుకోవచ్చునని అన్నారు. ఇటువంటి ప్రాథమిక విషయ పరిజ్ఞానం అన్ని మతాల వారికి అవసరమన్నారు.అదే విధంగా సాంస్కృతిక, విద్యాహక్కులు కూడా అందరికీ సమానమే అన్నారు. అనంతరం పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పలగాని తిమోతి రాజ్యాంగ పీఠిక పాఠ్య భాగాల ప్రతులను హాజరైన వారికి పంపిణీ చేసారు. ఇంకా ఈ సమావేశంలో వివిధ క్రైస్తవ సంఘాలకు చెందిన నాయకులు కే కే రవికుమార్, ఏ. వీ. ఎస్. మణి, డగ్లస్, జోసెఫ్, సన్నేకంటి మోసెస్, సిహెచ్ బోస్, కే. చిన భూషణం తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక దాడుల పట్ల బాలికలు అప్రమత్తంగా ఉండాలి

### చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సిస్టర్ విద్య




**మంగళగిరి మేజర్ న్యూస్ :** బాలికలపై జరిగే లైంగిక దాడుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సిస్టర్ విద్య పేర్కొన్నారు. గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ స్వచ్ఛంద సంస్థ వారి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ లో భాగంగా సోమవారం మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి బ్రహ్మానందపురం అంగన్వాడి సెంటర్లో బాలికలపై జరుగుతున్న లైంగిక దాడులు, బాల్యవివాహాలు, ప్రభుత్వ ఉచిత హెల్ప్ లైన్ నంబర్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిస్టర్ విద్య మాట్లాడుతూ... సమాజంలో ఏదో ఒక చోట బాలికలపై లైంగిక వేధింపులు జరుగుతున్నాయని, వాటి పట్ల ప్రతి ఒక్క బాలిక జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. బాలికలపై జరిగే అఘాయిత్యాలు, లైంగిక హింస, లైంగిక వేధింపులు, గృహహింస, మానవ అక్రమ రవాణా, నిర్బంధ వివాహాలు, డిజిటల్ వేధింపులు, ఆన్లైన్ వేధింపులు ఉంటాయని తెలిపారు. ఇవి బాలికల శారీరక మానసిక ఆరోగ్యం పై తీవ్రమైన ప్రభావం చూపి సామాజిక భద్రతకు ముప్పుగా మారుతున్నాయని అన్నారు. ఈ సమస్యల నివారణకు కుటుంబం, సమాజం, ప్రభుత్వం సమిష్టిగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. తాడేపల్లి మండలంలోని 10 గ్రామాల్లో బాలల హక్కుల పరిరక్షణ కోసం, బాల్యవివాహాల నివారణ కోసం, బడి ఈడు పిల్లలు ఎవరూ బడి బయట ఉండకూడదని లక్ష్యంతో తమ సంస్థ పనిచేస్తుందని తెలిపారు. బాలలకు జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యం హక్కులకు భంగం కలిగినట్లైతే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవలసి వస్తుందని తెలిపారు.పిల్లల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తు ఉన్నట్లు తెలిస్తే మీ తల్లిదండ్రులకి, పోలీసులకు, 1098కి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది నేలటూరి నాగమణి, అత్తోట పోతురాజు, పి అనిల్, టీ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు దాచేపల్లి మండల పరిషత్ సమావేశం

**దాచేపల్లి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దాచేపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించనున్నట్లు దాచేపల్లి ఇన్చార్జి ఎంపీపీ కందుల జాన్ సోమవారం తెలిపారు.మండల పరిషత్ కార్యాలయం లోని మీటింగ్ హాల్ లో ఉదయం 11 గంటలకు సమావేశం జరుగుతుందని ఆయన తెలిపారు. సమావేశం లో వివిధ శాఖల కు సంబంధించి సమీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. వివిధ శాఖలకు సంబంధించి మండల స్థాయి అధికారులు అందరూ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీపీ సూచించారు.

## సీనియర్ టిడిపి నేత పాపారావు కన్నుమూత



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** మండలంలో ఎస్సీ నేతగా కృషిచేసిన గోగులపాటి పాపారావు (60) కన్నుమూశారు. గత కొంతకాలంగా స్వల్ప అనారోగ్యానికి గురయ్యారు. 1983 తెలుగుదేశం పార్టీ స్థాపించిన నుండి ఆయన మరణించేవరకు తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.తెలుగుదేశం పార్టీలో మంచి గుర్తింపు పొందారు.ఆయన మరణించిన సమాచారం అందిన వెంటనే ఆయన నివాసానికి వెళ్లి మండలంలోని టిడిపి నేతలు ఆయన పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు ఏటుకూరి బ్రహ్మయ్య, టిడిపి నేత నెలకుదుటి బుజ్జి, సామాజిక ఆరోగ్య కేంద్రం కమిటీ డైరెక్టర్ అంద్ర ప్రసాదు, నీటిసంఘం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, బాబురావు,బెల్లంకొండ గోపాలరావు, సర్పంచ్ గుడిపూడి రాజు, మద్దినేని సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షులు భాష తదితరులు నివాళులర్పించారు.

## త్రికోటేశ్వరస్వామి దేవస్థానం హుండీ లెక్కింపు



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా నరసరావుపేట మండల ం, కోటప్పకొండ క్షేత్రములో వేంచేసి యున్న శ్రీ త్రికోటేశ్వరస్వామివారి దేవస్థానం సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధి కారి ఆధ్వర్యంలో ది 11-02-2026 బుధవారము నాడు దేవస్థానం హుండీ లెక్కింపు కార్యక్రమ ము నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి డి.చంద్రశేఖర రావు తెలిపారు.

## భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించాలని

### – అధికారులను ఆదేశించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ చీఫ్ విప్ వారి కార్యాలయంలో ఈనెల 15వ తేదీన జరగనున్న మన్నేపల్లి లక్ష్మీనరసింహస్వామి వారి తిరుణాల ఏర్పాట్లపై కీలక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొని, తిరుణాలకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. తిరుణాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, రాజకీయ నాయకులు సమన్వయంతో పనిచేయాలని చీఫ్ విప్ సూచించారు. తాగునీరు, ట్రాఫిక్ నియంత్రణ,, భద్రతా పరమైన అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. వివిధ శాఖల అధికారులు, జనసేన నాయకులు నిస్సంకర శ్రీనివాసరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెనాలి ఫోటోగ్రాఫర్స్ కు ఇండియా ఫోటో పరివార్ అవార్డ్స్



**తెనాలి మేజర్ న్యూస్ :** హైదరాబాద్ లో మూడు రోజుల పాటు జరిగిన ఫెస్టివల్స్ లో తెనాలికి చెందిన ఫోటోగ్రాఫర్స్ పాలు అవార్డులను అందుకున్నారు. ఆదివారం పురస్కారాన్ని హైదరాబాద్ హెచ్ఓడి కమలరాయ్, ఏపీపీడబ్ల్యూ అధ్యక్షులు పోసిన వీరేంద్ర కుమార్ చేతుల మీదుగా తెనాలిలోని సంతోష్ అధినేత కురగంటి రవి శంకర్ ఉత్తమ ఫోటో స్టూడియో అవార్డు అందుకున్నారు. వాసు ఫోటో స్టూడియో అధినేత ఎం ప్రభాకర్ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్ దక్కించుకున్నారు. విజయ్ డిజిటల్ అధినేత ఎస్ విజయ్ భాస్కర్ రెడ్డి వెడ్డింగ్ ఫోటోగ్రఫీ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్ దక్కించుకున్నారు. ది తెనాలి ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సెక్రటరీ కృష్ణ స్టూడియో అధినేత రఘు, శ్రీకాంత్, చిరంజీవి, గిరీష్ పలువురు సభ్యులు అవార్డులు అందుకున్న వారిని సోమవారం అభినందించారు.

# గామాలపాడు లో శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణోత్సవం



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం గామాలపాడు గ్రామం లో సోమవారం శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి, గోపయ్య స్వామి వార్ల కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. గ్రామం లో కొలువై యున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి, గోపయ్య స్వామి, అంకమ్మ తల్లి దేవస్థానం 14 వ వార్షికోత్సవం సందర్భంగా గ్రామస్తులు అమ్మవారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. పౌరోహితుడు సత్యనారాయణ అమ్మవారికి శాస్త్రోక్తంగా కళ్యాణం నిర్వహించగా, పుణ్య దంపతులు పీటలపై కూర్చొని కళ్యాణోత్సవం లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి, గోపయ్య స్వామి వార్లను పురవీధుల్లో అత్యంత వైభవంగా ఊరేగించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల సహకారంతో కళ్యాణోత్సవానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణోత్సవం సందర్భంగా అంకమ్మ తల్లి దేవస్థానం లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కమిటీ సభ్యులు తగు ఏర్పాట్లు చేసినట్లు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి మాలధారణ సమితి రాష్ట్ర అధ్యక్షులు అన్నం సైదులు గురుస్వామి తెలిపారు.

# రంజాన్ మాసం సందర్భంగా శానిటేషన్ పై కార్యాచరణ రూపొందించండి

**- శానిటేషన్ సిబ్బందితో సమీక్షలో ఎమ్మెల్యే నసీర్**



**గుంటూరు మెజర్ న్యూస్ :** రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో గుంటూరు నగరంలోని మసీదుల వద్ద శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో శానిటేషన్ అధికారులతో ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైన పండుగ అని, ఈ నేపథ్యంలో మసీదుల వద్ద ఎప్పటికప్పుడు శానిటేషన్ సక్రమంగా ఉండేలా దృష్టి సారించాలని సూచించారు. పట్టణంలో ఆవుల రోడ్లపై ఎక్కడంటే అక్కడ ఉంటున్నాయని, వీటి కారణంగా ప్రమాదాలు జరిగే మైక్రో ప్యాకెట్ల వారీగా శానిటేషన్ పై పర్యవేక్షణ ఉండాలన్నారు. డ్రెయినేజీల నిర్వహణలో ఎలాంటి అశ్రద్ధ వహించవద్దని చెప్పారు. ప్రతి ప్రాంతంలో తడి, పొడి చెత్త కలెక్షన్ పక్కాగా ఉండాలని సూచించారు. మురుగు, చెత్త నిల్వ ఉంటే దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని, తద్వారా వ్యాధులు ప్రబలుతాయని స్పష్టం చేశారు. శానిటేషన్ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సహించబోమన్నారు. ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో బ్లాక్ పాయింట్స్ (చెత్త నిల్వ చేసే ప్రదేశాలు) కనిపిస్తున్నాయని, వీటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# నేటి నుండి మాచవరంలో ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

**మాచవరం మేజర్ న్యూస్ :** శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వామి వారి 21 కళ్యాణ మహోత్సవ సందర్భంగా ఎడ్ల బలప్రదర్శన పోటీలు మాచవరంలో మంగళవారం నుండి ప్రారంభించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. మొదటి రోజు పాల పళ్ళు విభాగంలో ఎడ్ల బలప్రదర్శన పోటీలు ప్రారంభిస్తారని, మొదట బహుమతి 20వేలు రూపాయలు రెండో బహుమతి 15వేలు మూడో బహుమతి 12వేలు, నాలుగో బహుమతి 10వేలు, ఐదో మమత 8వేలు, ఆరో బహుమతి 6వేల రూపాయలు ఏడవ బహుమతి 5వేలు రూపాయలు తోపాటు షీట్లు అందజేయటం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.

# నేడు కోడ దూడ వేలంపాట

**మాచవరం మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మాచవరంలోని బస్టాండ్ సెంటర్లోని బొడ్రాయి వద్ద మంగళవారం కోడి దూడ వేలంపాట నిర్వహిస్తున్నట్లు బొడ్రాయి కమిటీ సభ్యులు తెలిపారు. బొడ్రాయికి సంబంధించి జమ్మి ఆవుకు కలిగిన కోడెదూడను వేలంపాట నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. వేలంపాటలో పాల్గొనే రైతులు, గ్రామస్తులు, కమిటీ సభ్యులు లను కలిసి పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు.

# మెగా సానిటేషన్ డ్రైవ్ ను ప్రారంభించి, తిరుణాళ్ళను ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలి

**- ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ**



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** ప్రముఖ శైవ క్షేత్రమైన కోటప్పకొండ పుణ్యక్షేత్రం లో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించనున్న తిరుణాళ్ళ ఏర్పాట్లను సోమవారం బీసీ వెల్ఫేర్ శాసనసభ కమిటీ సభ్యులు, నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. కోటప్పకొండలోని చిలకలూరిపేట మేజర్ వద్ద, శివ కుటుంబం ప్రాంతంలో, ఎర్ర చెరువు పరిసరాల్లో కొనసాగుతున్న పారిశుధ్య పనులను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించి పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని



ఆదేశించారు. తిరుణాళ్ళకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున చెత్త తొలగింపు, తాగునీటి సదుపాయం, తాత్కాలిక మరుగుదొడ్లు, రోడ్ల శుభ్రత వంటి అంశాలను ముందుగానే పూర్తి చేయాలని తెలిపారు. అదేవిధంగా భక్తుల రాకపోకలకు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట్ల సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండేలా పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మహాశివరాత్రి తిరుణాళ్ళను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పేర్కొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే గర్భిణీలు ఆకలితో వెళ్లకూడదు






**అమరావతి మేజర్ న్యూస్ :** స్కానింగ్ తో పాటు వివిధ పరీక్షలకు వచ్చే గర్భిణీలు ఎవరు ఆకలితో ఇంటికి వెళ్లకూడదని జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు గర్భిణీలకు చేస్తున్న సేవలు అభినందనీయమని సామాజిక ఆరోగ్య కేంద్రం స్త్రీల ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ మన్యం వీరాంజనేయులు అన్నారు. మండల కేంద్రమైన అమరావతిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పెదకూరపాడు కు చెందిన సుబ్రహ్మణ్యేశ్వర మెడికల్స్,ఫ్యాన్సీ స్టోర్ నిర్వాహకులు యామా నరేంద్రబాబు సహకారమతో వారి కుమార్తె వెంకట ప్రణవి జన్మదిన సందర్భంగా సోమవారం అమరావతి మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ ఆసుపత్రికి స్కానింగ్ తో పాటు పలు వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన గర్భిణీలకు పోషకాహారాన్ని పంపిణీ చేశారు. ఈసందర్భంగా జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరు సాంబశివరావు మాట్లాడుతూ గర్భిణీలకు పౌష్టికాహారం అందించేందుకు పెద్ద మనసుతో ముందుకు వస్తున్న ప్రతి ఒక్కరు అభినందనీయులని అన్నారు. దాత యామ నరేంద్రబాబు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమంలో గర్భిణీలకు పోషకాహారం అందించడానికి అవకాశం కల్పించిన జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. బుచ్చయ్యపాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ డాక్టర్ల సూచనలతో గర్భిణీలు జాగ్రత్తలు పాటించి బలమైన పోషకాహారాన్ని తీసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో జనచైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్ మాట్లాడుతూ వివిధ గ్రామాల నుండి వచ్చేటువంటి గర్భిణీలు ఆకలితో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ప్రతి నెల 9వ తేదీ పోషకాహారాన్ని పంపిణీ చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో ఆడవాళ్ళ ఆకుల సంఘం కోఆర్డినేటర్ తుండు లక్ష్మణ్, జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు,మేకల శ్రీనివాసరావు,షేక్ సుభాని, మహిళా కోఆర్డినేటర్ షేక్ జుబేదా తదితరులు పాల్గొన్నారు. గర్భిణీలకు పెరుగన్నం,రాగి జావా,కోడిగుడ్లు,యాపిల్ కాయలు,కివి పండ్లు,కమలా కాయలు,అరటి పండ్లు, డ్రైఫ్రూట్ లడ్లు, ఖర్జూర పండ్లు, చిక్కిలు,సున్నుండలు పంపిణీ చేశారు.

# సార్వత్రిక సమ్మెకు పలు యూనియన్ల మద్దతు



**కొల్లిపర మేజర్ న్యూస్ :** ఈ నెల 12వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికులు యానిమేటర్లు యానిమేటరు సాక్షరభారతి ఉద్యోగులు అంగన్వాడి ఆశ పంచాయితీ తదితర కార్మికులు పాల్గొంటారని తెలియజేస్తూ సోమవారం కొల్లిపర ఎంపీడీవో విజయలక్ష్మికి సిఐటియు జిల్లా మండల నాయకులు వినతిపత్రం అందజేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు కేవలం రూ. 3000 రూపాయలు వేతనంతో ఏ విధంగా ఆ కుటుంబం బ్రతుకుతుందో అర్థం కావటం లేదు జిల్లా నాయకులు ములకా శివ సాంబిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం సాక్షర భారతి యానిమేటర్లు వంటి వారిని స్కీం వర్కర్లుగా గుర్తించమని ప్రభుత్వాల్ని వేడుకుంటున్నా గాని పట్టించుకోకపోవడం అన్యాయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవి వీరికి వర్తించకపోవటానికి కారణం ప్రభుత్వం వీరిని ఉద్యోగులుగా చెప్పటమేనని తెలిపారు. కార్మిక వర్గానికి ఉరితాడుగా మారుతున్న లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2025 విత్తన చట్టం వద్దు చేయాలని ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని కోరుతూ ఈనెల 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొనాలని సిఐటియు మండల కన్వీనర్ ఎం జయప్రద కోరారు. అంగన్వాడి మండల అధ్యక్షురాలు నిర్మల జ్యోతి విలేకరులతో మాట్లాడుతూ 12వ తేదీ కొల్లిపర అంబేద్కర్ విగ్రహం నుండి కార్మిక కర్షక ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండ లక్ష్మీనారాయణ సిఐటియు జిల్లా కార్యదర్శి జి రమణ అంగన్వాడి నాయకురాలు జి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజముద్రతో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ : ప్రభుత్వ చీఫ్ విప్ జీవి






**వినుకొండ మేజర్ న్యూస్ :** రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం జీవి రైతుల ఆకాంక్షకు అనుగుణంగా రాజముద్రతతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు తెలిపారు. వినుకొండ మండలం గోకనకొండ గ్రామంలో సోమవారం నిర్వహించిన "మీ భూమి – మీ హక్కు" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీఫ్ విప్ జీవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రీసర్వే పూర్తయిన గ్రామాల్లో 22 లక్షలకు పైగా రాజముద్ర తో పాస్ పుస్తకాలు ప్రభుత్వం జారీ చేసిందన్నారు. గత వైసిపి పాలనలో రైతుల పట్టాదారు పాసుపుస్తకాలపై జగన్ ఫోటోలు వేసుకున్నారని, చివరికి సర్వే హద్దురాలు సైతం వదల్లేదు అన్నారు. ఫోటోలకి చిహ్నాలకు కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేశారని ఆయన ఎద్దేవా చేశారు. గత వైసిపి ప్రభుత్వం చేసిన తప్పులు సరిచేస్తూ కూటమి ప్రభుత్వం భూ యజమానులకు హక్కులు కల్పిస్తున్నారని తెలిపారు. గతంలో భూమి సబ్ డివిజన్ చేసేందుకు 550 రూపాయలు చెల్లించాల్సి ఉందని, నేడు కూటమి ప్రభుత్వ పాలనలో కేవలం 50 రూపాయలతో సబ్ డివిజన్ చేయటం జరుగుతుందని, సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రైతు సంక్షేమ ప్రభుత్వం సాగుతుందన్నారు. రైతు ఆర్థిక ఆదాయం పెంచేందుకు ఉద్యాన పంట సాగును కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తూ అనేక రాయితీ రుణాలు అందిస్తుందన్నారు. రైతులకు అందిస్తున్న సంక్షేమ రాయితీలను సద్వినియోగం చేసుకొని రైతు ఆర్థిక ప్రగతి సాధించాలని ఆయన కోరారు. గత వైసిపి పాలనలో గ్రామంలో వర్గాల మధ్య చిచ్చు, ప్రజల మధ్య వివాదాలు పెట్టి ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో అశాంతిని నెలకొల్పారన్నారు. పచ్చని పల్లెలు ప్రశాంతంగా ఉండాలని, గ్రామాల అభివృద్ధి ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గ్రామాల్లో అన్ని పార్టీలకు చెందిన ప్రజలు ఐక్యంగా ఉండి, ఎన్నికల సమయంలో ఎవరి అభిమానానికి తగ్గట్టుగా ఓట్లు వేసుకొని అనంతరం గ్రామాభివృద్ధికి గ్రామ పెద్దలందరూ ఐక్యంగా కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## డిఎస్పీగా ఎంపికైన నాగేశ్వరావును సత్కరించిన పోలీసు అధికారులు



**తెనాలి మేజర్ న్యూస్ :** డీఎస్పీగా ఎంపికైన పట్టణానికి చెందిన శివ నాగేశ్వరరావును తెనాలి డీఎస్పీ జనార్ధనరావు, పోలీసు ఉన్నతాధికారులు సోమవారం సత్కరించారు. స్థానిక ఎస్డిపివో కార్యాలయంలో పోలీస్ శాఖ తరపున అభినందన సభ నిర్వహించారు. డిఎస్పి, ఇతర పోలీస్ అధికారులు నాగేశ్వరరావు దంపతులతో పాటు తన తండ్రి కోటేశ్వరరావును సన్మానించి సత్కరించారు. ఒక పక్క పేదరికం, మరోపక్క గ్రూప్ వన్ సాధించాలన్న ఆశయం నాగేశ్వరరావు ను ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేశాయని డిఎస్పి జనార్ధనారావు పేర్కొన్నారు. గ్రూపు పరీక్షలకు అనేక పర్యాయాలు సన్నద్ధమై విఫలం చెందడం, అనంతరం 2019 లో విలేజ్ సెక్రెటరీగా ప్రభుత్వ కొలువులోకి చేరినప్పటికీ గ్రూప్స్ సాధించాలన్న తన ఆశయం కల గా మారకూడదని మరోప్రయత్నం చేసి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎపిపిఎస్సి గ్రూప్ వన్ ఫలితాల్లో డిఎస్పి గా ఎంపికై యువతకు ఆదర్శప్రాయంగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా తమ శాఖ తరపున సన్మానించి అభినందించినట్లు తెలిపారు. పట్టణ సిఐ లు వి మల్లికార్జునరావు, కె రాముల నాయక్, ఎస్ సాంబశివరావు, తాలూకా సిఐ షేక్ నాయబ్ రసూల్, ఎస్సై కె ఆనంద్, సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్యప్రభ వాహనంపై శ్రీకపిలేశ్వరస్వామివారి కటాక్షం



**తిరుపతి బ్యూరో మేజర్ న్యూస్ :** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజైన సోమవారం ఉదయం 7 గంటలకు శ్రీ కపిలేశ్వర స్వామివారు సూర్యప్రభ వాహనంపై కటాక్షించారు. భజనమండళ్ల కోలాటా లు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పుర వీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. చీకటిని ఛేదించి లోకానికి వెలుగు ప్రసాదిం చేవాడు సూర్యుడు. సూర్యుని ప్రభ లోకబంధువైన కోటిసూర్యప్రభామూర్తి శివదేవునికి వాహనమైంది. మయామోహాంధకారాన్ని తొలగించే సోమస్కంద మూర్తి, భక్తులకు సంసారతాపాన్ని తొలగిస్తున్నారు. అనంతరం శ్రీ సోమస్కందమూర్తి, శ్రీకామాక్షి దేవి అమ్మవారికి స్నపన తిరుమంజనం ఘనంగా జరిగింది.



ఇందులో పాలు, పెరుగు, తేనె, పండ్ల రసాలు, చందనంతో అభిషేకం చేశారు. వాహన సేవలో ఆలయ సూపరింటెండెంట్ చంద్ర శేఖర్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.



## ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం పోస్టర్ను ఆవిష్కరించిన

### – జాయింట్ కలెక్టర్ సంజనా సింహ్



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బిఐ) ఆధ్వర్యం లో ఫిబ్రవరి 9 నుండి 13 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం సందర్భంగా, ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంపొందించేందుకు రూపొందించిన పోస్టర్లను నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జాయింట్ కలెక్టర్ సంజనా సింహ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కె.ఎస్. రాంప్రసాద్ మరియు డీఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఝాన్సీరాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజలు సరైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో ఆర్థిక అక్షరాస్యత ఎంతో కీలకమని, సురక్షిత బ్యాంకింగ్ విధానాలు, డిజిటల్ లావాదేవీలు, పొదుపు అలవాట్లు మరియు ఆర్థిక మోసాల నుంచి రక్షణపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ వారోత్సవం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్తనపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం సంద ర్భంగా బ్యాంకింగ్ సేవలు, బీమా, పెన్షన్ పథ కాలు మరియు డిజిటల్ ఆర్థిక భద్రతపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఈనెల 10 నుంచి ఆన్లైన్ టికెట్స్ విడుదల

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, నరసరావుపేట మండలం, కోటప్పకొండ క్షేత్రములో వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి తిరుణాల సందర్భంగా స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులకు ది 10-02-2026 మంగళవారము నుండి మండప అభిషేకము రూ.500/-, వి.ఐ.పి. దర్శనము రూ.300/- శీఘ్ర దర్శనము రూ.200/- మరియు ప్రత్యేక దర్శనము రూ.100/- టిక్కెట్లను ఆన్లైన్లో aptemples.ap.gov.in టిక్కెట్లును బుక్ చేసుకోగలరని ఆలయ సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి డి.చంద్రశేఖర రావు తెలియజేశారు.

## గుండ్లకమ్మ వంతెన పనులను త్వరితగతిన పూర్తి చేయాలి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ మండలం గోకనకొండ నుండి పువ్వాడ గ్రామాల మధ్య గుండ్లకమ్మ నదిపై నిర్మిస్తున్న హై లెవల్ బ్రిడ్జి పనులను ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సోమవారం పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణంలో ఎక్కడా నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు జరగాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో గుండ్లకమ్మ వాగు పొంగి ప్రవహించడం వల్ల గోకనకొండ, పువ్వాడ పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ వంతెన పూర్తయితే రవాణా కష్టాలు తొలగిపోతాయని ఆయన పేర్కొన్నారు. వీలైనంత త్వరగా వంతెనను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్లకు మరియు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జనసేన నాయకులు నిశంకర శ్రీనివాసరావు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116